## బిలియన్ చీర్స్..జయహెూ



ముంబై,తొలివెలుగు:అక్టోబర్ 17నుంచి టి20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు జరగనున్నాయి.ఈ నేపథ్యంలోనే టీమిండియా న్యూ జెర్సీని లాంచ్ చేసింది. సరికొత్త జెర్సీలో ఆటగాళ్లు తళుక్కుమన్నారు. టీమిండియాకుకిట్ స్పాన్స ర్ అయిన ఎంపీఎల్ స్పోర్ట్స్ నూతన జెర్సీని ఆవిష్కరించింది.ఇది డార్క్ బ్లూ కలర్‌లో ఉంది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/




# తొలి వెలుగు


గురువారం,
14 అక్టోబర్ 2021
www.tolivelugu.com
హైదరాబాద్
తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## ఇక నయా భారత్



ఢిల్లీ,తొలివెలుగు : దేశంలో నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పన ఎంతో ముఖ్యమన్నారు ప్రధాని మోడీ.అప్పుడే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమై ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయొచ్చని చెప్పారు.ఫలితంగా ఉద్యోగ కల్పన సాధ్యమౌతుందని వివరించారు. ఢిల్లీలో పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ ను ఆయన ప్రారంభించారు.దేశానికి రాబోయే 25 ఏళ్ల కోసం గట్టి పునాది వేస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వం చేపట్టిన పనులు సకాలంలో పూర్తయ్యేలా ఇది ఉపయోగ పడుతుందన్నారు.

# హాట్ స్పాట్!

## మీకు బాధ్యత లేదు..మాకు భద్రత లేదు

ప్రతిపక్షాలు మరో వాదన వినిపిస్తున్నాయి. కరోనా సాకు చెప్పి కేసీఆర్ కుట్రకు తెరతీశారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి.ఎందుకంటే హుజూరాబాద్ లో జనం ఈటలకే జై కొడుతున్నారు. సర్వేలన్నీ అటువైపే ఉన్నాయి.దీంతో.. కరోనా పేరుతో కొత్త కుట్రకేమన్నా తెరతీశారా అని భయపడుతున్నారు.





హుజూరాబాద్, తొలివెలుగు:
జస్ట్ పారసిటమల్‌తో కరోనా పోతుందనే గొప్ప దూరదృష్టి గల నేతలున్నరాజ్యంలో ఏం జరుగుతుంది..?మొన్ననాగార్జునసాగర్ లో చూశాం.సాగర్ కేంద్రంగా కరోనా వీర విజృంభణ చేసింది.తాజాగా ఎలాగైనా గెలవాలనే స్వార్థంతో పాలకపక్షం గుంపులు గుంపులుగా లీడర్లను,క్యాడర్ ను హుజూరాబాద్‌లో దింపేసిందనే ఆరోపణలొస్తున్నాయ్.దీంతో హుజూరాబాద్ మరో సాగర్ అవుతుందనేభయాలు పెరిగిపోయాయి.

- హుజూరాబాద్‌లో కరోనా భయం
- మరో సాగర్ కానుందా..!
- మంత్రి గంగులకు పాజిటివ్
- ఇన్నాళ్లు ఆయనతో తిరిగిన..
- టీఆర్ఎస్ నేతల గుండెల్లో దడ
- టెస్టుల కోసం గులాబీల పరుగులు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## షా వస్తున్నారా..?

### ●కమలం మాస్టర్ ప్లాన్



హుజూరాబాద్, తొలివెలుగు:

హుజూరాబాద్ ఉప ఎన్నిక టీఆర్ఎస్, బీజేపీకి ఎంతో కీలకం. గులాబీ పార్టీ ఓడితే రానున్న ఎన్నికలపై ప్రభావం తప్పదు.అదే కమలం పార్టీ ఓడినా అంతే.ప్రస్తుతం రెండు పార్టీల టార్గెట్ ఒక్కటే. హుజూరాబాద్ లో జెండా పాతాలి.టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం మంత్రులు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులంతా ఐదు నెలలుగా హుజూరాబాద్‌లోనే మకాం వేసిన పరిస్థితి.ఇటు ఈటల రాజేందర్ ఒక్కరే అన్నీతానే అయి నడిపిస్తున్నారు.గెలుపుపై ధీమాతో అప్పుడప్పుడు రాష్ట్ర బీజేపీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు.రేపేమాపో కేసీఆర్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# టైం వచ్చిందా?

## ఇది దేనికి దారితీయనుంది?



హైదరాబాద్, తొలివెలుగు:

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు త్వరలో ప్రమోషన్ రానుందా?పార్టీ అధ్యక్షుడిగా ఆయనకు పట్టాభిషేకం జరగనుందా?అంటే అవుననే గుసగుసలు ఆ పార్టీలో వినిపిస్తున్నాయి.కూతురు కవిత కొన్నాళ్లుగా పార్టీకి దూరంగా ఉండటం,అల్లుడు హరీష్ రావు హుజూరాబాద్ ఉపఎన్నికలో బిజీగా ఉండటంతో..ఇదే అదనుగా కేటీఆర్‌ను టీఆర్ఎస్ చీఫ్‌గా చేయడానికి కేసీఆర్ ఆలోచన చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. టీఆర్ఎస్‌లో సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే గ్రామ,మండల,జిల్లాస్థాయిల్లో కార్యవర్గాన్నినియమించింది అధిష్టానం.ఈ ప్రక్రియలో కీలక ఘట్టమైన టీఆర్ఎస్ అధినేత ఎంపికకు కూడా ఇప్పటికే ముహూర్తం పెట్టింది.అక్టోబర్ 25న టీఆర్ఎస్ ప్రెసిడెంట్‌కు ఎన్నికను జరపనుంది. ఇందుకు సంబంధించి అక్టోబర్17 నుంచి నామినేషన్లను కూడా స్వీకరించనుంది.అయితే ఈసారి కేటీఆర్‌తో నామినేషన్ వేయించాలని కేసీఆర్ ఆలోచన చేస్తున్నట్టుగా తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికలకు రెండేళ్ల

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## పెరుగుట..విరుగుటకేనా?




హుజూరాబాద్, తొలివెలుగు:
హుజూరాబాద్ ఉప ఎన్నికలో గెలుపుకోసం టీఆర్ఎస్ చెమటోడుస్తోంది. ఏ చిన్నఅవకాశాన్ని కూడా వదులుకోకుండా అన్నిమార్గాల్లో ప్రయత్నాలు చేస్తోంది. హుజూరాబాద్ వార్‌లోకి దిగిన కారు పార్టీకి తొలుత కేడరే కనిపించలేదు.మెజార్టీ కార్యకర్తలు ఈటల వెంట వెళ్లడంతో అధిష్టానం కంగారుపడిపోయింది.ఆ తర్వాత క్రమక్రమంగా ఈటల క్యాంప్ నుంచి ఒక్కొక్కరిని లాగడం మొదలుపెట్టింది. బంపర్ ఆఫర్లు ఇస్తూ వారిని తమ బాస్కెట్‌లో వేసుకుంది.చిన్న,పెద్ద అనే తేడా లేదు, ఈటలకు సపోర్ట్‌గా ఉన్నారని తెలిస్తే చాలు..

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## అధికారం నెత్తికెక్కిందా!

### ● మహిళ ఇల్లు కూల్చిన సర్పంచ్

వికారాబాద్, తొలివెలుగు:
అధికార టిఆర్ఎస్ పార్టీలోని బడా నాయకుల నుంచి చోటా నాయకుల వరకు అందరూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా, యాలల్ మండలం, సంగెం కుర్దు గ్రామములో టిఆర్ఎస్ సర్పంచ్ దారుణానికి వడిగట్టాడు.స్థానికంగా వడ్ల సునంద అనే మహిళ నివాసం ఉంటున్నఇంటిని దౌర్జన్యంగా జేసీబీతో కూల్చివేశాడు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## లోయలో బస్సు.. 32 మంది మృతి



కాట్మండు, తొలివెలుగు:

నేపాల్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసు కుంది. బస్సు అదుపుతప్పి లోయలో పడింది.ఈ ప్రమాదంలో 32 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.దసరా పండుగ సందర్భంగా వలస కార్మికులు నేపాల్‌లోని గంజ్ నుంచి ముగు జిల్లాలోని గామ్‌గఢికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పి 300 అడుగుల లోతున్న లోయలో పడిన బస్సు తునాతునకలు అయ్యింది.

# మళ్లీ..ఇదేం మాయరోగం

- కరోనా బాధితుల్లో మరో ఇన్ఫెక్షన్
- వెన్నుముకకు క్షయవ్యాధిలాంటిది!
- స్టెరాయిడ్ వాడిన వారిలో..!
- పూణేలో నలుగురిలో గుర్తింపు



ఢిల్లీ, తొలివెలుగు:

కరోనా వైరస్ భయాల నుంచి ఇప్పుడిప్పుడే దేశం కోలుకుంటున్నసమయంలో..కొత్త సమస్యలు బయటపడుతున్నాయి.ఈ మహమ్మారి బారిన పడిన వారిలో కొందరిపై ఇప్పటికే బ్లాక్ ఫంగస్ దాడి చేస్తోంటే..అది చాలదన్నట్టు మరో కొత్త సమస్య కూడా తయారైంది.పూణేలో గత మూడు నెలల్లో కరోనా నుంచి కోలుకున్ననలుగురు రోగులలో మరో కొత్త రకం ఇన్ఫెక్షన్ బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. కరోనా నుంచి పూర్తిగా కోలుకున్ననెల తర్వాత ఓ వ్యక్తి తేలికపాటి జ్వరం, తీవ్రమైన నడుము నొప్పితో ఆస్పత్రిలో చేరారు. తొలుత సాధారణ సమస్యే అనుకుని కండరాల సడలింపు కోసం మందులు ఇచ్చారు.ఆపై నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్‌తో చికిత్స అందించారు.అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఎంఆర్ఐ స్కాన్ తీయగా..వచ్చిన ఫలితాన్ని చూసి వైద్యులు షాక్ అయ్యారు. స్పాండిలోడిస్కిటిస్ బాధితుల్లో కనిపించినట్టుగా.. వెన్నెముక-డిస్క్ ప్రాంతంలో ఆ రోగులకు ఇన్ఫెక్షన్ సోకినట్టుగా గుర్తించారు వైద్యులు.ఈ సమస్యను అస్పెర్‌గిల్లస్ ఆస్టియోమైలిటిస్ అని అంటారని చెబుతున్నారు.ఒకరకంగా వెన్నెముకకు క్షయ వ్యాధి సోకిట్టుగా అనుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## మన్మోహన్‌కు అస్వస్థత

ఢిల్లీ,తొలివెలుగు: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను వెంటనే ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించారు.కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు మన్మోహన్.ఈ క్రమంలోనే ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు.ప్రముఖ వైద్యుడు డాక్టర్ నితీష్ నాయక్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## అరుణాచల్ మాదే: డ్రాగన్

కథలొద్దంటూ ఇండియా వార్నింగ్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

